


# జయలక్ష్మి పెళ్ళి : "మురళీకృష్ణ"

సాయంత్రం అయిదున్నర గంటల వేళలో హిమాయత్‌నగర్‌లోని ఓ రెండంతస్తుల మేడ 'రాధానివాస్' ముందు స్కూటర్ ఆపాను. గేటు తీస్తూ నౌకరుచెప్పాడు : "అయ్యగారు మీకోసమే కనిపెట్టుకుని వున్నారు" అని. పోర్టికోలో స్కూటర్ పార్క్ చేసి, లోపలికివెళ్ళాను. డ్రాయింగ్‌రూమ్‌లో కూర్చుని వున్నాడు శేషారెడ్డి !

"కమాన్ భాస్కర్! కరెక్ట్ టైముకు వచ్చావే! గుడ్ " అంటూ పలుకరించాడు.

"ఏ విషయం తెలియదటోయ్ రెడ్డి ! నీతో టైమ్‌చెప్పి తప్పడమే?" రెడ్డికి ఎదురుగా సోఫాలో కూర్చుంటూ అన్నాను.

"నిన్ను రమ్మన్నది ఎందుకో తెలుసా ?...నీకు ఓ మాంచి 'కొండపల్లి బొమ్మ'ను చూపెడతాను." అన్నాడు రెడ్డి.

"ఏమిటోయ్‌రెడ్డీ ! నీకు పనిలేకపోతే సరి ... బొమ్మను చూపెట్టడానికేనా ఎంతపనివున్నా తప్పక రమ్మని ఫోన్ చేశావ్ ? బాగుంది !"

"బొమ్మంటే కొయ్యబొమ్మకాదోయ్‌జోగినాధం! కొండపల్లి బొమ్మలాంటి అందమైన, సజీవమైన విగ్రహం !"

అర్థంకాక అతడికేసి ప్రశ్నార్థకంగా చూశాను.

"ఆల్‌రైట్ ! ఉపోద్ఘాతం లేకుండా, వున్న విషయం సూటిగా చెప్పేస్తాను. ఇప్పుడు నిన్ను పిలిపించింది పెళ్ళిచూపులకి" — ప్లెయర్స్ టిన్‌లో నుండి సిగరెట్ తీసి వెలిగించుకుంటూ తాపీగా అన్నాడు.

"పెళ్ళిచూపులకా... ?!" వింటూనే ఆశ్చర్య పోయాను.

"కంగారుపడకు ! ప్రమాదకరమైన విషయమేమీ కాదు ఇది."

"అదికాదోయ్ రెడ్డీ ! కాస్త ముందుగా చెప్పి వుంటే బావుండేది కదా ?" నన్ను నేను చూసు కుంటూ అన్నాను.

"ఇప్పుడు మాత్రమేం? — పెళ్ళికొడుకులా వున్నావ్ యీ మేకప్‌లో... లైట్‌గ్రేకలర్ టెర్రీ

కాటన్ ప్యాంటు - వైట్ టెరిన్ టకప్ - గ్రీన్ కలర్ టై - బ్రిల్‌క్రీమ్ ప్రకటనకు పనికివచ్చేలా వున్న క్రాఫు - ఏంజిల్స్‌బ్యూటీ పౌడరు కోటింగ్ కొట్టిన ముఖం ... చాలదా ఏం ? ...బహా యీ విషయం అవతలివ్యక్తికి తెలియదు. అనఫీషియల్ ఇంటర్వ్యూ లాంటిదనుకో !"

"........... .."

"ఏం ఇష్టంలేదా ?...పోనీ మానేద్దాం ! నీ అభిరుచికి. ఆశయాలకు తగిన అమ్మాయికదా అన్న దృష్టితో నిన్ను పిలిపించాను. నువ్వు పోగొట్టుకుంటానంటే నాకేం అభ్యంతరం లేదు..."

"నో ! నో ! అదికాదు"—నన్ను పూర్తిగా చెప్పనివ్వలేదు రెడ్డి.

"మరేదీలేదు. అమ్మాయిని చూడు. తర్వాత నీ అభిప్రాయంచెప్పు. అంతే"

మా ఇద్దరి మధ్యగల స్నేహ బాంధవ్యంతోటి అధికారంతో శాసించాడు శేషారెడ్డి. అతడి మాటను కాదనడం నాకు సాధ్యంకాదు.

"ఇప్పుడే వస్తాను" అని రెడ్డి లోపలికి వెళ్ళాడు.

బహుశా ఆ అమ్మాయిని తీసుకు వచ్చేందుకు కాబోలు ననిపించింది. ఓసారి బాగా సర్దుకుని కూర్చున్నాను. టకప్. నెక్‌టై కాస్త అడ్జస్ట్ చేసుకుని. వాలికతో పెదాలు తుడుచుకున్నాను. ఇది బలహీనత కావచ్చు. కాని ఆ స్థితిలో ప్రతి మనిషికి సహజం !

లోపలి గుమ్మం దగ్గర చప్పుడయేసరికి. తల ఎత్తి చూశాను. శేషారెడ్డి. అతని వెనుక కుందనపు బొమ్మలాంటి పడుచు. ఆవిడతోబాటు ఓ పదహారేళ్ళ కుర్రాడు లోనుండి వచ్చారు.

ఎదురుగానూ కుర్చీలలో కూర్చున్నాక రెడ్డి పరిచయం చేశాడు.

"మావూళ్ళో పంతులుగారమ్మాయి జయలక్ష్మి. ఏదో పరీక్ష వ్రాయడం కోసం ఇక్కడికి వచ్చింది ఈ అబ్బాయి ఆవిడ తమ్ముడు రవి. స్కూల్ ఫైనల్‌చదువు తున్నాడు ..." అని నాతో అని - జయలక్ష్మి వైపు చూశాడు. "ఇయన పేరు భాస్కరరావు. అని నా క్లోజ్ ఫ్రెండ్. ఐ. ఏ. యస్. ప్యాసై యిటీవలే సెక్రటేరియట్‌లో జాయినయ్యాడు." అని పరస్పరం తెలియ జేశాడు.

భుజం మీదికి పమిటచెరుగు నిండుగా కప్పుకుని. రెండుచేతులూ జోడించి. "నమస్కారం" అంది వీణ మీటినట్లుగా ! ఆవిడ అందాన్ని. కంఠమాధుర్యాన్ని ఆస్వాదించడంలో లీనమైన నాకు. ఎప్పటికోగాని స్ఫురించలేదు ప్రతి నమస్కారం చేయాలని !

"అతవాళ్ళతో మాట్లాడటమంటే మా భాస్కర్‌కి తగిన విధేయం జయా ! రిజర్వ్‌డ్-గ్రటా అనుకోక కాస్త నీవే పలుకరించాలి మరి" అన్నాడు రెడ్డి.

రెడ్డి మాటలకు నిజంగానే సిగ్గుపడ్డాను.

ఇంతలో నాయర్ కాఫీ ట్రే తీసుకువచ్చి మా మధ్య టీపాయ్‌మీద వుంచి. కాఫీ కలుపబోయాడు.

"మస్తెత్ను నాయర్ ! నేను కలిపిస్తాను" అంటూ ముందుకు వంగింది జయలక్ష్మి.

కాఫీ కలుపుతుంటే ఆవిడ చేతి గాజులచప్పుడు చాలా శ్రావ్యంగా తోచింది. పంచదార త్వరగా కరుగకపోతే బావుండుననుకొన్నాను. ఇలాంటివి జీవితంలో చాలా చిన్న కోరికలు. కానీ ఫలించవు.

"తీసుకోండి ! గెస్టు ఫస్ట్ !" అని ఓ కప్పు నాకు అందించింది. కాఫీ అందుకొంటూ ఆవిడ కళ్ళలోకి చూడబోయాను. లజ్జతో వాలిపోయాయి అవి.

అందరికీ కాఫీ ఇచ్చాక తనూ ఓ కప్పు పుచ్చుకుని కూర్చుంది. నా చేతిలోని కాఫీ సిప్‌చేస్తూ జయలక్ష్మిని నిశితంగా పరికించాను. చూస్తూవుంటే దృష్టి మరల్చాలనిపించడం లేదు. అంత అందంగా వుంది. సుమారు ఇరవై మూడు, ఇరవై నాలుగు సంవత్సరాల వయసు వుండివుంటుంది. బంగారుఛాయలో మెరిసిపోతూ నిగనిగలాడుతోంది శరీరం. దాదాపు అయిదున్నర అడుగుల ఎత్తు - సన్నగా. నాజూగ్గా. మరీ చెప్పాలంటే డైనమిక్‌గా వుంది. కోలముఖం. నుదుటిమీద మధ్యగా జ్యోతి' ఆకారంలో తిలకం - విశాలమైన కళ్ళు - సన్నటిముక్కు - ధనుస్సులా వంపు తిరిగిన పెదాలు - గులాబి రంగులో పల్చితంగా మెరిసే నున్నటి బుగ్గలు - నవ్వినపుడు బుగ్గపైన పడే అందమైన సొట్ట - చెవులకు బెంగాలీ రింగులు. పిరుదుల వరకు వ్రేలాడే నల్లటి కేశసముదాయం. వాటిమధ్య మనసు మత్తెక్కించే మల్లెలు... శరీరం రంగుకు తగినట్లుగా నల్లని డెకరాన్ చోళీపై తెల్లని వెంకటగిరి నేత చీరలో మరీ అందంగా వుంది.

సర్వత మరచి. అలాగే చూస్తుండిపోయాను కొంతసేపు. చిన్నగా దగ్గాడు రెడ్డి. కాస్త వులిక్కిపడి. కాఫీ త్రాగడం పూర్తిచేశాను. అప్పటికే అందరూ కాఫీ త్రాగడం పూర్తయి నావేపు చూస్తున్నారు.

జయలక్ష్మితో మాట్లాడాలనిపించింది. పెదాల మధ్య ఏవో మాటలు కదిలాయి. కాని వెలుపలికి రాలేదు. జయలక్ష్మి అందం నన్ను ముగ్ధుణ్ణి చేయడమేకాదు. ఆవిడముందు మూగవాడిగా కూడా చేసింది.

నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ కొంతసేపు రెడ్డి ఏదో మాట్లాడాడు. కాని అతడి మాటలు నా చెవులకెక్కలేదు. ఆ అందాల రాశితోబాటు జీవితాన్ని గూర్చిన ఎన్నో మధురమైన వూహలు. ఆ వూహలకు తగిన రూపచిత్రాలు నా కళ్ళకు కట్టినట్లయింది. శేషారెడ్డి మాటలకు జవాబుచెప్తూ. జయలక్ష్మి అప్పుడప్పుడూ నన్ను క్రీగంట పరికించడం నేను గమనించక పోలేదు. ఇంతలో మాట్లాడుతున్న వాడల్లా గబుక్కునలేచి ఏదో పనివున్న వాడికిమల్లే మేడమెట్ల వైపు వెళ్లాడు రెడ్డి. బహుశా నేనూ-జయలక్ష్మి పరస్పరం మాట్లాడుకునే అవకాశం కలిగించేందుకలా వెళ్లాడేమోనని అభిప్రాయ పడ్డాను. మేడమీదకు వెళ్ళిన రెడ్డి. క్రింద హాల్లోవున్న రవిని కేకవేసి పిలవడంతో నా అభిప్రాయం నిజమేననిపించింది.

వచ్చిన సదవకాశాన్ని జారవిడుచుకోవడం మంచి లక్షణం కాదని, జయలక్ష్మిని పలకరించాను. ఏమాత్రం జంకూ-గొంకూ లేకుండా చాలా ఫ్రీగా జవాబులిచ్చి సరదాగా మాట్లాడింది. ఆవిడ మాట్లాడుతుంటే మరికాసేపు మాట్లాడితే బాగుండునని, నవ్వుతున్నపుడుచూస్తే, మరికాసేపు నవ్వుతూ వుంటే బాగుండుననీ అనిపించడంలో నాకు వింత ఏమీ తోచలేదు. సాహిత్యం. రాజకీయాలు. సినిమాలు-ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం ! ఎంత టైమ్ గడిచిందీ, ఎలాగడిచిందీ తెలియలేదు. జయలక్ష్మిచెప్పిన జవాబుల్నిబట్టిచూస్తే ఆవిడకు కేవలం స్కూల్లో చదివిన మెట్రిక్ విజ్ఞానమేగాక చాలవరకు ప్రపంచ జ్ఞానం, యుక్తాయుక్త విచక్షణ తెలియడమేకాదు-సంగీత సాహిత్యాలలో కూడా పరిచయమున్నట్లు తెలిసింది...

...రెడ్డి మేడదిగి వచ్చాడు రవితోబాటు. వెళ్ళడానికి ఉద్యుక్తురాలవుతూ లేచింది జయలక్ష్మి.

"వెళ్ళొస్తాం శేషన్నయ్యా !...మా మామయ్యగారు ఎదురుచూస్తూ వుంటారు...రేపు వుదయం బస్సులో వూరికి వెడుతున్నాం !" అని రెడ్డిదగ్గర శెలవు తీసుకుని రెండడుగులు ముందుకు వేసి నాకు సమీపంగా ఆగింది.

రెండు చేతులతోటి నిండుగా నమస్కరిస్తూ. "శెలవు ఇప్పిస్తారా ?... జ్ఞాపకం వుంచుకుంటారు కదూ !" అంది.

ఆ మాటకు పొంగిపోతూ. "నేనే ఆ మాట అడుగుదామనుకుంటున్నాను... వెళ్ళిరండి! విష్‌యూ గుడ్‌లక్ !" అన్నాను.

"థ్యాంక్‌యూ. వస్తానండీ !"...పోర్టికోవైపు అడుగువేసింది జయలక్ష్మి. రవి. అక్కయ్య ననుసరించాడు...వాళ్ళిద్దరూ గేటుదాటి వెళ్ళేంతవరకు అలాగే చూస్తుండిపోయాను.

"మనం మేడమీదకు వెడదాం రావోయ్ భాస్కర్ ! తాపీగా మాట్లాడుకుందాం" అని మేడపైకి దారితీశాడు శేషారెడ్డి.

మేడమీద బాల్కనీలోని రూఫ్‌గార్డెన్‌లో కబుర్లు చెప్పుకుంటూ కులాసాగా గంటల తరబడి రాత్రికి రాత్రి గడిపివేయడం మాకు బాగా అలవాటు. జయలక్ష్మిని గూర్చి ఆలోచిస్తూ ఓ కుర్చీలో కూర్చున్నాను.

## రెట్టింపు జీతం

ఒక కుర్రవాడు ఎక్కడా ఉద్యోగం దొరకక ఒక యజమానిదగ్గర ఎప్రెంటిస్‌గా చేరాడు. "ఒక నెల రోజులుపోయాక రెట్టింపుగా జీతం యిస్తాను ఈ నెలలో మాత్రం జీతం వుండదు" అని ముందే చెప్పాడు యజమాని. నెల గడిచాక జీతం నిర్ణయించమన్నాడు కుర్రాడు. మొదట చెప్పిన రెట్టింపు సంగతికూడా గుర్తుచేశాడు.

యజమాని : క్రితం నెల ఏం తీసుకున్నావు?

కుర్రాడు : ఏమీ తీసుకోలేదండీ !

యజమాని : అయితే దానికి రెట్టింపు తీసుకో పో!.

చేతిలోని వైన్ బాటిల్, గ్లాసులు టీపాయ్‌మీద పెట్టి ఎదుట సోఫాలో కూర్చున్నాడు రెడ్డి

'ఈవేళ నీకు పార్టీ యిద్దామని క్రొత్తవెరైటీ 'వైన్' తెప్పించాను" అంటూ గ్లాసులు నింపాడు.

ఛీర్స్ చెప్పుకుని, గ్లాసు పెదాలమధ్య పెట్టుకున్నాను.

అయిదు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచింది.

రెడ్డి అన్నాడు, "ఇప్పుడు చెప్పు ఎలావుంది!"

"చాలా బావుంది. ఇదివరకు మనం త్రాగిన వాటికన్నింటికంటే బావుంది."

శేషారెడ్డి నా మాటకు పెద్దగా నవ్వాడు.

"ఈ 'మదిర' సంగతి కాదోయ్ భగవాన్లూ పే నడుగుతోంది! ఇంత క్రితం నీవుచూసిన మయూరాక్షి సంగతి "

"ఓ ఐసీ ... జయలక్ష్మి చాలా బ్యూటిఫుల్‌గా వుంది. ఆవిడను పెండ్లి చేసుకోవడం నిజంగా జీవితంలో అపూర్వమైన వరం."

"అంతగా నచ్చిందా నీకు "

"నిజం రెడ్డీ! ఐ లైక్ హర్ వెరీ మచ్ " దృఢంగా అన్నాను.

'ఆల్‌రైట్! కొంతసేపు మనం ఇక ఆ విషయాన్ని వదిలేద్దాం ... ఇప్పుడు నీకు ఓ కథ చెప్పాలనిపిస్తోంది. విన్నాక నే నడిగిన దానికి జవాబులు చెప్పాలి సుమా '

"కథాగిథా ఏమీ వద్దు. జయలక్ష్మి' ని గూర్చి ఎంతైనా చెప్పు వింటాను."

'ముందు ఇది వినవోయ్! తర్వాత అలాగే ఆవిడను గూర్చి మూంచి కబుర్లు చెప్తాను ... చెప్పబోయే కథ బాగా సీరియస్‌గా వినాలిమరి."

"అలాగే! చెప్పు-వింటాను' ఖాళీగ్లాసు టేబుల్ మీద పెట్టి కుర్చీలో జేరగిలబడి కూర్చున్నాను వినడానికి సిద్ధంగా.

రెడ్డి, సిగరెట్ వెలిగించుకుని చెప్పసాగాడు...

"సుమారు ఏడెనిమిదేళ్ల వెనక్కు-వెళ్ళి, అక్కడనుండి చెప్పుకువస్తాను. మా వూళ్లో జగన్నాథం పంతులుగారని వుండేవారు. అప్పట్లో ఒక్క మా వూళ్లోనే కాదు - ఆ చుట్టుప్రక్కల వూళ్ళలో కూడా జగన్నాథం పంతులుగారిని మించిన వ్యాపారస్థు లుండేవారుకాదు బ్రాహ్మణ వ్యవసాయ - బ్రాహ్మణ వ్యాపారం' అని మొదట్లో కొంమంది నవ్వారు కానీ ఆయన వ్యాపారం లక్షలలో జరిగేది. ఆయనకు అప్పుడు ఇద్దరమ్మాయిలు, ఇద్దరబ్బాయిలు. పెద్దమ్మాయికి అప్పటికి పదిహేను, పదహారు సంవత్సరాలుంటాయి. చిదీపం పెట్టుకునేంత అందంగా వుండేది. ఆ వయసులోనే. స్కూల్ ఫైనల్ అవగానే కాలేజీ చేర్పించి, పెద్ద చదువులు చెప్పించాలని అన్నారు జగన్నాథంగారు. కానీ ఆ అమ్మాయి చదువు మీద ధోరణి అంతగా లేకపోయింది. ఆ వయసులోనే ఆ అమ్మాయిలో పెండ్లి చేసుకొని గృహిణి కావాలన్న వాంఛ బలీయంగా నాటుకుపోయింది. తండ్రి కాలేజీలో చేరమని నయానా భయానా చెప్పినా, చదువులో తనకాట్టే ఆసక్తి లేదని ఖండితంగా చెప్పివేసింది తన స్నేహితురాళ్ళలో ఒక్కొక్కరికీ పెళ్లిళ్ల అవడం, కొంతమంది మాతృమూర్తు లవడం - ఆ అమ్మాయిలోని అభిప్రాయాన్ని మరింత దృఢం చేశాయి. చివరకు తల్లితో మనసులోని మాటను చెప్పకుండా దాచలేకపోయింది. కుమార్తె అభిప్రాయాన్ని విన్న తల్లి సంబంధాలు వెతకమని భర్తను పురమాయించింది. 'అలాగే చూద్దాం' అని కొన్నాళ్ళు కాలక్షేపం చేసినా, భార్య పోరుకొద్దీ ఆ ప్రయత్నాలు చేశారు జగన్నాథంగారు. కానీ ఏ సంబంధమూ ఆయనకు నచ్చేది కాదు. ఎంతటి వాళ్ళయినా తన అంతస్థుకు తగింది కాదనీ, ఇంకా కొద్ది కాలం ఆగితే ఇంకా గొప్ప సంబంధం తెస్తాననీ, అన్నింటినీ కొట్టిపారేసేవారు. ఆయనది అసలు మొదటినుంచీ డాబుసరి తత్వం! దానికి తోడు వ్యాపారం మరీ జోరుగా వుండడంతో ఆయన మరోమెట్టు ఎక్కారు. ఏ సంబంధమూ నిశ్చయంచేయక, వెతకడంలోనే సంవత్సరాలు గడిపారు. రోజురోజుకీ ఆ అమ్మాయికి మానసికవ్యధ అధికమైంది సంసారజీవితం కోసం ఆవిడ మరింతగా కలలు కనేది .. అలాగే నాలుగేళ్ళు గడిచాయి. ఆవిడకు ఇరవై సంవత్సరాలు నిండాయి. ఏ సంబంధమూ స్థిరపడలేదు. ఆ అమ్మాయి కోరికలూ తీరలేదు. ఇంతలో జగన్నాథంగారివ్యాపారపరిస్థితులు తారుమారయ్యాయి ... వింటున్నావా భాస్కర్ !"

కుర్చీలో కదిలాను. 'ఆ వింటున్నా గానీ — అసలు నీవు చెప్పేదేమిటో తెలిసే చెప్తున్నావా లేక మైకంలో మాట్లాడుతున్నావా ?"


రెడ్డి సర్దుకుని కూర్చుని మరో సిగరెట్ వెలిగించాడు.

'ఈ కొద్ది డోసుకే స్పృహ తప్పి మాట్లాడేంత కుర్రాణ్ణి కాదులేవోయ్! చెప్పేది జాగ్రత్తగావిను "

"యస్ ..ప్రొసీడ్ .."

'జగన్నాథంగారి వ్యాపారం క్రిందుమీదులయింది. ఉన్నట్టుండి అన్ని విధాలా నష్టం వచ్చింది. ఎంత ప్రయత్నించినా నిలద్రొక్కుకోలేక పోయారు. చివరకు ఎంతస్థితికి వచ్చిందంటే- ఉంటున్న పెద్దమేడ అద్దెకిచ్చి. ఆ డబ్బుతో రోజులు గడుపుతూ, వూరిచివర ఓ చిన్న యింట్లో అద్దెకుండేవాళ్ళు...బాగున్నరోజుల్లో పెండ్లి అయిపోయి వుంటే బావుండేదని ఆ అమ్మాయి ఎంతగానో బాధపడేది. కూతురు మనసు తెలిసిన తల్లి కూడా ఎంతో విచారించేది. కాని జగన్నాథంగారు ఏమాత్రం విచారించేవారుకాదు. పరిస్థితి అలా వున్నా. గొప్పసంబంధాలు వెతికితెచ్చే మాటలు తప్ప మరోవిధంగా ఆలోచించేవారుకాదు ఆయన. ఎవరైనా ఏ సంబంధమైనాచెప్పినా వారిమీద విరుచుకు పడేవారు.

ఇలాగే మరి కొంతకాలం గడిచింది. 'తనను జీవితంలో పెండ్లిచేసి పంపగలడా తండ్రి " అన్న చింత నానాటికీ ఆవిడలో ఎక్కువయింది. ఊహ తెలిసిన నాటినుండీ గృహిణి కావాలని తానెంతగా వాంఛించి, కలలుకని మురిసిపోయిందో - అది అంత గగనకుసుమంగా మారేసరికి ఆవిడ మితిలేని క్షోభపొందేది. ఈ మారు ఏ సంబంధం వచ్చినా, తండ్రిని అందర్నీ ఒప్పించి వివాహం చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చిందంటే- ఎంతగా బాధపడి వుండాలో వూహించుకోవచ్చు. ఇలా వుండగా వున్నట్టుండి ఒకనాడు రాత్రి కొంతమంది పెండ్లిసంబంధమై వారింటికి వచ్చారు. వచ్చిన వాళ్ళలో ఒకరు వరుడు, అతని మేనమామ, అతడి బాబాయి. మరొకరు అతడి స్నేహితుడు. వారిది ప్రక్క-జిల్లాలోని ఓ గ్రామం. వరుడుకూడా వ్యాపారస్తుడు. వ్యాపారరీత్యా ఆ వూరికిరాగా ఎవరో చెప్పితే వచ్చామని అన్నారు. వరుడికి



సుమారు ముప్పయి సంవత్సరాలుంటాయి, అతడి కిది రెండో పెళ్ళి. మొదటిభార్యతో అతడికి సంబంధంలేనట్లు, కోర్టుమూలంగా విడాకులద్వారా విడిపోయినట్లు చెప్పారు. తమ పూళ్ళో అందుకు సంబంధించిన కోర్టుదస్తావేజులున్నాయనీ ; కావలసివస్తే వచ్చి చూచుకోవచ్చుననీకూడా అన్నారు. ఐతే వాళ్ళుచెప్పినషరతు ఒకటి - సంబంధం నచ్చితే మరునాటిరాత్రికే వివాహం జరిగిపోవాలని. జగన్నాధంగారికి యీ సంబంధమూ నచ్చలేదు. మరునాదే పెళ్ళి జరిగిపోవాలని వాళ్ళు అనడం మూలాన తల్లికూడా కొంత సంశయించింది. కానీ ఆ అమ్మాయి తనకీ సంబంధం మనస్ఫూర్తిగా నచ్చిందనీ, ఎలాగైనా మరునాడు ఆ పెండ్లి జరిపించి వేయమనీ సిగ్గూ - బిడియం చంపుకొని తల్లిదండ్రులతో వాదించింది. చివరకు సరే నన్నారు వాళ్ళు.

మొదటినుండీ జగన్నాధం పంతులుగారి కుటుంబంతో నాకు సన్నిహిత పరిచయ ముండడం, ఆయన నా మాటకు కాస్త విలువయివ్వడం - వీటి మూలాన ఆ రాత్రి వచ్చినవారితోబాటు మాఇంటికి వచ్చారు జగన్నాధంగారు. అంతా విన్నాను. అమ్మాయి అభిప్రాయం ఏమిటోకూడాగ్రహించుకోగలిగాను. అప్పటికప్పుడు టాక్సీ మాట్లాడుకొని రాత్రికిరాత్రి వాళ్ళ వూరు వెళ్ళాము. వారు చూపెట్టిన కోర్టు కాగితాలుచూస్తే, అందులో తేడా ఏమీ కనిపించలేదు. వెంటనే తెల్లారేసరికి అంపరం తిరిగి వచ్చేశాము. ఒకరోజు వుండి వాళ్ళను గురించిన వివరాలను వాకబు చేద్దామంటే వ్యవధి లేకపోయింది. పరిశాల్ని భర్యకు వదలి పెండ్లి పనులు హడావుడిగా చేశాము ఆ రాత్రి ముహూర్తం జరిగిపోయింది. మరు ఉదయం తమతోబాటు అమ్మాయిని తీసుకు వెడుతామన్నారు. వెళ్ళబోయేముందు విందు ముస్తాబుతో నా పాదాల ముందు వాలి, ఆశీర్వదించమని నమస్కరించింది. "కొన్ని సంవత్సరాలుగా కలలుకని మురిసిపోయిన వైవాహిక జీవితాన్ని నందనవనం చేసుకోమని" చిరునవ్వుతో ఆశీర్వదించాను. మనసులో, రాబోయే మధుర జీవితాన్నిగూర్చిన కోటి కోర్కెల గుత్తుల బరువుతోనూ - కనిపెంచిన తలిదండ్రులనూ, తోబుట్టువులనూ విడిచివెళ్ళలేకపడే బాధ బరువుతోనూ, వరుడితోబాటు అత్తవారింటికి వెళ్ళిపోయింది పెళ్ళికూతురు. కాని...కాని..."

చెప్పడం ఆపాడు రెడ్డి. ఏమిటో బాధగా చేతిలోని సిగరెట్ అష్ట్రేలో వదేశాడు.

"ఏమిటి ?" ఆతృతగా కుర్చీలో ముందుకు వంగి అడిగాను.

"అత్తవారింటికి వెళ్ళిన మూడు నెలలకల్లా ఆ అమ్మాయి పుట్టింటికి వచ్చేసింది...ఆవిడ శీలం మంచిదికాదన్న అభిప్రాయంలో భర్త పంపివేశాడని నలుగురూ అన్నారు. కానీ, కారణం ఎవ్వరికీ తెలియదిది ... వూహించదిది ..అంతేకాదు - ఆవిడ ఎవ్వరికీ తెలియచెప్పలేనిదికూడా !...తొలి భార్య డైవర్సు యివ్వడానికి కారణంకూడా అదే నని తెలిసింది.

"వాటీజ్ ఇట్ రెడ్డీ ?" కారణం తెలుసుకోవాలని నాలో ఆతృత పెరిగింది.

"పదహారో సంవత్సరంనుంచీ గృహజీవితాన్ని గురించి ఎన్నో మధుర స్వప్నాలుకని మురిసిపోయి, చివరకు పరిస్థితుల ప్రాబల్యం వలన ఏదో ఒక సంబంధమంటూ స్థిరపడితేచాలు - 'పెండ్లి'అంటూ జరగడానికి - అన్న స్థితిలో మనసులో కోటి కోరికలతో చేసుకున్న వివాహం ఆవిడకు సుఖాన్నివ్వలేక పోయింది భాస్కర్ ! ... కారణం ఆ భర్త పురుషత్వం లోపించిన వ్యక్తి" గట్టిగా నిట్టూర్చాడు రెడ్డి.

"ప్చ్ ప్చ్ ...పూర్ గర్ల్ !" ఆవిడమీద ఎంతో జాలి కలిగింది నాలో.

"సుఖాన్నివ్వలేక పోగా, లేనిపోని అనుమానా

---

ఓ జంట ప్రేమికులు రాత్రిపూట షికారు బయలుదేరారు.

ప్రియుడు : "ఓ హో ! ఆ నక్షత్రాలు చూశావా ? అచ్చగా...." అంటున్నాడు.

ప్రియురాలు : మధ్యలోనే అడ్డువచ్చింది. తనలాగే మెరిసిపోతున్నాయని అంటాడను కొని, ముద్దుగా మురిపెంగా దగ్గరకుచేరి "అచ్చగా .. చెప్పవేం...." అచ్చగా.... అంటోంది వెచ్చగా.....

అతను "అచ్చగా నిన్నటిలాగేవున్నాయి" అన్నాడు.

ప్రియురాలు : చరచర వెనక్కు తిరిగి సరసర యింటికి పోయింది. ఆ రాత్రి రాత్రంతా మూడంకేసి ముడుచుకునే పడుకుంది.

---

లతో ఆవిడను మానసికంగానూ, శారీరకంగానూ చాల బాధించేవాడు భర్త. అతడి బాధ భరించలేక పుట్టిల్లు చేరింది. తన మనసులో వ్యధ కంటే ఇరుగుపొరుగు వారు అనే మాటలు, వేసే నీలాప నిందలు - వీటితో మరింతగా క్రుంగిపోయింది. ఆవిడ జీవితంలో తన కాళ్ళమీద తాను నిలబడడం కోసం, గతంలో ఆపివేసిన చదువును మళ్ళీ కొనసాగించింది. బ్రతుకులో తనకిక సుఖంలేదని గుండె రాయి చేసుకుంది ... ఇదీ కథ ! విన్నావు కదూ భాస్కర్ !"

"అః ! పాపం ఎంత బాధపడి వుంటుందో !"

"ఇప్పుడు నే నడిగే దానికి జవాబు చెప్పు భాస్కర్ ! అందరు స్త్రీలలాగే ఆవిడకూ ఆశలూ - కోరికలూ వుండవా? తనూ నలుగురిలా సుఖపడాలన్న వాంఛ ఆమెలో వుండదా ?"

"ఎందుకుండదు రెడ్డీ ఆ ఆశ ప్రకృతి సహజం కదా."

"తన విషయం తెలిసీ, అంగీకరించి పునర్వివాహం చేసుకోగలిగిన సంస్కారవంతుడు దొరయితే లభిస్తే ఆవిడ ఎంతో పొంగిపోతుంది కానీ లోకం ఒప్పుకోదు కదూ భాస్కర్ ?"

"మనం పరిగెడితే లోకం తరుముతుంది. మనం తరమగలిగితే మనకు లోకం భయపడి పరుగెడుతుంది. ఐనా రోజులు మారిపోయాయి రెడ్డీ ! ఆవిడ మళ్ళీ పెళ్ళి చేసుకోవడం తప్పేమీ కాదు. చేసుకోబోయే వ్యక్తి కూడా తప్పుగా భావించవలసిన అవసరంలేదు."

"నిజంగానే అంటున్నావా యీ మాట?" అనుమానంగా అడిగాడు.

"నిజం రెడ్డీ ! గుర్రం ఎక్కిన నిషాలో అనడం లేదు - తెలిసే చెప్తున్నాను."

"గుడ్ ! ఐతే నీవు ఇప్పుడు చేసుకోబోయేది పునర్వివాహం" సిగరెట్ నుసి అష్ట్రేలో విదిలిస్తూ నా ముఖంలోకి చూచి అన్నాడు.

"వా...ట్...?" నా చేతిలోని సిగరెట్ జారిపోయింది. "ఐతే నీ కథలోని అమ్మాయి, సాయంత్రం నేను చూసిన వ్యక్తి". - మధ్యలో అందుకున్నాడు రెడ్డి -

"ఒక్కరే !...ఏం ఇప్పుడు నీ అభిప్రాయం మారిపోయిందా ?" వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు.

"......"నే నేమీ జవాబు చెప్పలేకపోయాను వెంటనే.

"చూడు భాస్కర్ ! మొదట నీవుచూసినఅమ్మాయినిగూర్చి అడిగినప్పుడు ఎంతోగొప్పగా చెప్పావు. ఆవిడను పెండ్లిచేసుకోవడం నీజీవితంలో అపూర్వమైన వరం - అనికూడా అన్నావు. ఆ తర్వాత ఓ అమ్మాయి కథ చెప్పినపుడు సానుభూతి చూపించావు. ఆవిడకు కలిగిన పరిస్థితులలో మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చునని - చేసుకోవడం తప్పుకాదని అనగలిగావు...కానీ ఇరువురూ ఒకరేనని, నీవే ఆ ముందడుగు వేయాలనీ వినేసరికి, వెనుకంజ వేస్తున్నావు. జవాబు చెప్పలేక పోతున్నావు. కదూ భాస్కర్ !...మనం అనుకుంటున్నంతగా ముందుకు పోవడంలేదు బ్రదర్ ! ఆశయాలకూ - ఆచరణకూ మధ్య ఎంతో దూరముంది ఇంకా ! మనలో జీర్ణించుకు పోయిన పాత సిద్ధాంతాలను, భావాలను పూర్తిగా వదలలేక - మనసుకు నచ్చిన ఆధునిక భావాలను ఆచరణలో పెట్టలేక యీ సంధియుగంలో నలిగిపోతున్నాంకదూ " లేచి బాల్కనీ పిట్టగోడ వానుకొని నిల్చున్నాడు శేషారెడ్డి.

"దయ్యచేయకు రెడ్డీ ! నన్ను కాస్త ఆలోచించుకోనివ్వు మరి "

"ఓ అయామ్‌సారీ భాస్కర్ నిన్ను అవాలనికాదు..జనరల్‌గా చెప్పాను. టేక్ టైమ్ అండ్ టెల్‌మీ ..నీ అభిప్రాయం చెపితే, జగన్నాధం పంతులుగారికి వుత్తరం వ్రాస్తాను."

"ఇది కేవలం నేను నిర్ణయించిచెప్పే విషయం కాదుకదా రెడ్డీ ? మా అమ్మా-నాన్నలతో మాట్లాడాలిగా !"

"అవునవును నేను స్నేహితుడిగా యీ విషయంలో ఒత్తిడి చేయడంలేదు. ఇది నీ జీవితానికి సంబంధించిన సమస్య భాస్కర్ ! స్నేహితాన్ని

గూర్చిన ముఖమాటం ఇందులో వుండకూడదు."

"పై నెలలో మావూరు వెడుతున్నానుకదా! అప్పుడు మా వాళ్ళతో మాట్లాడివచ్చాక చెపుతాను. కాని ఒకటి మాత్రం నిజం! ఆ అమ్మాయిని పెండ్లి చేసుకోవడం అపూర్వమైన వరం!... నాకో నెల రోజులు టైమివ్వు రెడ్డీ!"

"ఇట్సాల్ రైట్ ...ఇక ఆ టాపిక్ ఆపేసి, కులాసా కబుర్లు చెప్పుకుందాం! ఇప్పటికే చాలా రాత్రయింది......' అని శేషారెడ్డి మళ్ళీ సోఫాలో కూర్చుని బాటిల్, గ్లాసులు చేతిలోనికి తీసుకున్నాడు.

నేనూ చేయి కలిపాను.

కులాసాగా గడిచిపోయింది ఆ రాత్రి.

* * *

సుమారు ఓ నెలరోజులు గడిచాయి.

ఊరికి వెళ్ళి తిరిగి వచ్చిన మరునాడే, ఆఫీసుకు వెడుతూ శేషారెడ్డి బంగళాకు వెళ్ళాను. న్యూస్ పేపరు చదువుతూ హాల్లోకూర్చొని వున్నాడు రెడ్డి.

"హల్లో భాస్కర్! ఎప్పుడు రావడం? ఏమిటి విశేషాలు? అందరూ కులాసాయేనా?" ప్రశ్నా పరంపరతో పలుకరించాడు.

"నిన్నరాత్రి వచ్చాను. అందరూ బాగున్నట్లే!... నీకో ముఖ్యమైన వార్త చెప్పడానికి హుటా హుటిగా వచ్చాను. జయలక్ష్మిని మ్యారేజ్ చేసుకొనేందుకు మా పెద్దవాళ్ళు ఒప్పుకొన్నారు రెడ్డీ!" అన్నాను, కాస్త ఆవేశంగానూ ఆనందంగానూ.

"వెరీగుడ్ భాస్కర్! కంగ్రాచు లేషన్స్!... నిన్ను తప్పక అభినందించాలి. ..ఈరోజే జగన్నాధంగారికి వుత్తరం వ్రాస్తాను. ఈ కబురు తెలియగానే జయలక్ష్మి ఎంత సంతోష పడుతుందో?... మనసా కోరి - సంతోషంతో జీవితాన్ని పంచుకోడానికి వచ్చిన భార్య లభించడం కంటే, పురుషుడి జీవితంలో మరోగొప్ప అదృష్టం లేదు భాస్కర్!"

"........." జయలక్ష్మిని గూర్చి ఎవో తీయని కలలు కంటున్న నాకు, రెడ్డి మాటలు సరిగా వినిపించలేదు.

"కూర్చో భాస్కర్ కాఫీ త్రాగి వెడుదువుగాని!" అని, "నాయర్" అంటూ లోపలికి వినిపించేలా కేక పెట్టాడు.

జయలక్ష్మి ఎంత ఆనందిస్తుందో తెలియదు కాని. శేషారెడ్డి మాత్రం చాలా ఆనందంగా, హుషారుగా కన్పించాడు.

ఇంతలో బయటనుండి 'పోస్' అన్న కేకతో యిద్దరం ఆలోచనల నుండి వులిక్కిపడి తేరుకున్నాం.

శేషారెడ్డి పోస్టుమన్ అందించిన కవరు తీసుకుని వచ్చాడు. కవరు ఓపెన్ చేసి. అందులోని వుత్తరం తీశాడు. ఆ ఉత్తరం చదువుతోన్న రెడ్డి ముఖకవళికలు క్షణ క్షణానికీ మారిపోయాయి. మధ్యమధ్యలో నిట్టూర్చాడు. కారణం అర్థంగాక ఆతృతగా అతడికేసి చూశాను. ఉత్తరం చదవడం పూర్తి చేసి, నా చేతి కిచ్చి ఉసూరుమని సోఫాలో జారగిలబడ్డాడు శేషారెడ్డి.

## ఎంత సంతోషమో



మధ్య ప్రదేశ్ లోని కొండజాతి మగువ ఫొటో: సి ఎస్. రావు.

గబగబా లెటర్ చదివాను...

"చిరంజీవి శేషుకి!

జగన్నాధం ఆశీర్వాదములు! ఉ! త!! జయలక్ష్మికి పునర్వివాహము చేయ సంకల్పించినట్లూ, నీ ఎరుకలో మంచిసంబంధం ముఖ్యంగా అమ్మాయి విషయంతెలిసీ అంగీకరించే సహృదయుడిని చూడమనీ - యిదివరలో నీకు వుత్తరం వ్రాశాను. నీవా ప్రయత్నంలో వున్నట్టుకూడా ఓసారి వ్రాశావు. దైవికంగా ఇక్కడే ఓ సంబంధం చాలా హఠాత్తుగా కుదిరింది. అబ్బాయి ఎమ్. ఏ. పాసయి ప్రక్కటౌనులోని కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. పేరు 'మధురబాబు'. అబ్బాయికి తండ్రి లేడు. ఉన్న ఒక్క తల్లికూడా మనఃపూర్వకంగా యీపెండ్లికి అంగీకరించడం మన జయ అదృష్టం. లగ్నంకూడా స్థిరంచేసుకున్నాం! పై నెల ఇరవై ఏడో తారీఖు నాడు లగ్నం. ఈ లోగా మొనటి పెళ్ళికి సంబంధించిన వ్యవహారం సెటిల్ చేసుకోవాలి.

పెళ్ళికి వారం రోజులు ముందుగా వచ్చి, అన్నివిధాల సాయపడగలవని కోరుతున్నాను. చి॥ జయలక్ష్మి నిన్ను తప్పక ముందుగా రమ్మని వ్రాయమంటోంది.

ఆశీస్సులతో —

—జగన్నాధం పంతులు."

... ... ... ...

ఉత్తరం మడిచి, టీపాయ్‌మీద పడవేసి, లేచి నిల్చున్నాను.

"చూడు భాస్కర్! -"రెడ్డి ఏదోచెప్పబోయాడు.

"వద్దు రెడ్డీ! నీవేమీ చెప్పవద్దు! అనుకున్నదానిని ఆచరణలోకి తీసుకు రావడంలో నేనే ఆలస్యం చేశాను... 'జయలక్ష్మి' లాంటి స్త్రీని భార్యగా పొందే అదృష్టం నాకు లేదు.. ఇట్సాల్ రైట్! ఏమయితేనేం, ఆవిడకు మళ్ళీ 'జీవితం' లభించబోతోంది. అదే మనకు సంతోషం... మే గాడ్ బ్లెస్ హర్...!"

"... ... ..."

"వస్తాను రెడ్డీ! ఆఫీసుకు టైమవుతోంది .." అని పోర్టికో వైపు అడుగు వేశాను.

"నాకు ఏం చెప్పాలో తోచక కాదోయ్, శేషారెడ్డి మౌనంగా నిల్చున్నాడు. ★